Date: 01.06.2007
Publication: Andhra Jyothi
Page No.: 06
Center: Hyderabad
Client Name: Hysea

mutual
www.mutualpr.com



# చిన్న కంపెనీలకు రాయితీల పొడిగింపు : సీఎం

(బిజినెస్‌బ్యూరో)

హైదరాబాద్, మే 31: ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న చిన్న, మధ్యతరహా కంపెనీలకు (ఎస్ఎంఇ) 2009 తరువాత కూడా ఎస్‌టిపిఐ పథకం కింద రాయితీలు కొనసాగించేందుకు కేంద్రంతో చర్చిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కేంద్రం ఇప్పటికే ఈవిషయమై ప్రణబ్‌ముఖర్జీ నేతృ త్వంలో మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. గురువారంనాడు హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ (హైసియా) 15వ వార్షిక అవార్డుల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ చిన్న, మధ్యతరహా కంపెనీల కోసం ప్రత్యేక ఆర్థిక మండలిని ఏర్పాటు చేయడంతో సహా ఎస్ఎంఇ రంగం వృద్ధికి చేయగలిగినంత చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నిజమైన బూమ్ ఇక ముందు కనిపిస్తుందని వైఎస్ అన్నారు. కార్యక్రమంలో హైసియా ప్రెసిడెంట్ అనిల్‌జంపాల మాట్లాడుతూ చిన్న కంపెనీల అభివృద్ధికి తోడ్పా టు అందించాల్సిందిగా కోరారు. గేమింగ్, సోషల్ కంప్యూటింగ్ వంటి కొత్తరంగాల్లో కంపెనీలు వస్తున్నాయని, వీటికి తగిన ప్రోత్సాహం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



ముఖ్యమంత్రి నుంచి హైసియా అవార్డులు అందుకుంటున్న ప్రదీప్(జుస్టెక్), నరేశ్ (నిపుణ), రఘుగణేశన్ (ఎవినియాన్), శక్తిసాగర్ (ఎడిపి). చిత్రంలో ఐటి మంత్రి దామోదర్‌రెడ్డి, హైసియా ప్రెసిడెంట్ అనిల్ జంపాల ఉన్నారు.

## వార్షిక అవార్డుల విజేతలు

రాష్ట్రంలో 2005-06 ఆర్థిక సంవత్సరానికి అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఐటి కంపెనీలకు ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అవార్డులను అందజేశారు. ఉత్తమ దేశీయ స్టార్టప్ కంపెనీగా తరయ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఉత్తమ ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా ఆక్సెంచూర్ సర్వీసెస్, దేశీయ ఎస్ఎంఇ ఐటి కంపెనీగా వాల్యూ లాబ్స్, ఎంఎన్‌సి ఐటి కంపనీగా కీన్ ఇండియా అవార్డులు గెలుచుకున్నాయి. ఐటిఇఎస్ విభాగంలో దేశీయ కంపెనీ నిపుణ సర్వీసెస్, ఎంఎన్‌సి కంపెనీ బిఎ కాంటినమ్ సొల్యూషన్స్‌కు అవార్డులు లభించాయి. సాఫ్ట్‌వేర్ ఉత్పత్తుల విభాగంలో అవార్డుల కోసం మొత్తం 16 దరఖాస్తులు.రాగా ఎస్‌డిజి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ రూపొందించిన ఆమ్‌లాక్, జుస్టెక్ సిస్టమ్స్ తయారు చేసిన ఇబిజ్‌మెయిలర్ అవార్డులు గెలుచుకున్నాయి. మోటరోలా ఇండియా రూపొందించిన ఎ910 ప్లస్ ప్రత్యేక జ్యూరీ అవార్డు పొందింది. ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అవార్డులు ఎడిపి ప్రైవేట్ లిమిటెడ్, ఆన్సర్‌థింక్ ఇండియా, ఎవినియాన్ ఇండియా, కీన్ ఇండియా, ప్రోమంత్ర ఇండియా సాధించాయి. ఎడిపి ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శక్తిసాగర్‌కు ఐటి, ఐటిఇఎస్ రంగాల్లో పరిశ్రమకు చేసిన సేవలకు గానూ ప్రత్యేకంగా అవార్డు అందజేశారు.